## "మధురమైన పిల్లలూ - జ్ఞాన రత్నాలను ఇచ్చి పుచ్చుకుంటూ మీరు ఒకరికొకరు జ్ఞానంతో పాలన చేసుకోవాలి, పరస్పరం చాలా-చాలా ప్రేమతో ఉండాలి"

**ప్రశ్న:-** అనారోగ్యము లేక కర్మభోగము ఉన్నా కూడా అపారమైన సంతోషము ఏ ఆధారముపై ఉండగలదు?

**జవాబు:-** విచార సాగర మంథనము చేసే అలవాటును ఏర్పరచుకోండి. ఏదైనా కర్మభోగము లేక అనారోగ్యము వచ్చినట్లయితే మీతో మీరు మాట్లాడుకుంటూ ఉండండి - ఇప్పుడు నేను 84 జన్మల పాత్రను పూర్తి చేసాను, ఇది పాత చెప్పు, ఈ పాత లెక్కాచారాలను సమాప్తం చేసుకోవాలి. తర్వాత మనం 21 జన్మల వరకు అన్ని వ్యాధుల నుండి ముక్తులైపోతాము. ఏదైనా అనారోగ్యం తొలగిపోతూ ఉంటే సంతోషం కలుగుతుంది కదా.

**పాట:- మాతా, ఓ మాతా...**

**ధారణ కొరకు ముఖ్య సారము:-**

1. స్వయాన్ని మాస్టర్ బీజరూపులుగా భావిస్తూ కర్మేంద్రియాలను ఇముడ్చుకొని శాంతిలో కూర్చునే అభ్యాసము చేయాలి.
2. విచార సాగర మంథనము చేసి సంతోషములో ఉండాలి మరియు చాలా సంతోషముతో పాత కర్మభోగాన్ని సమాప్తం చేసుకోవాలి. నేను 84 జన్మల చక్రమును పూర్తిచేసాను, ఇప్పుడు శివబాబా వద్దకు వెళ్తున్నాను అని మీతో మీరు మాట్లాడుకోవాలి.

**వరదానము:- గౌరవమును యాచించేందుకు బదులుగా సదా ఉన్నతమైన స్థితిలో ఉండే సర్వుల పూజ్యనీయ భవ**

తాము ముందుకు వెళుతున్నా కానీ ఇతరులు తాము ముందుకు వెళుతున్న దానికి తమకు గౌరవమును ఇవ్వడం లేదు అని చాలా మంది పిల్లలు భావిస్తారు. కానీ గౌరవమును యాచించేందుకు బదులుగా స్వయానికి స్వయమే గౌరవమును ఇచ్చుకున్నట్లయితే ఇతరులు కూడా స్వతహాగానే గౌరవమును ఇస్తారు. స్వయానికి గౌరవమును ఇచ్చుకోవడం అనగా స్వయమును సదా మహాన్ శ్రేష్ఠ ఆత్మగా అనుభవం చేసుకోవడం. ఎలాగైతే మూర్తి ఆసనంపై ఉన్నప్పుడు పూజ్యనీయంగా ఉంటుంది, అలాగే మీరు కూడా సదా తమ ఉన్నతమైన స్థితిలో స్థితులై ఉండండి, అప్పుడు పూజ్యనీయులుగా అయిపోతారు, అందరూ తమంతట తామే గౌరవమును ఇస్తారు.

**స్లోగన్:- మాయను తిరస్కరించేవారే సర్వుల సత్కారులుగా అవుతారు.**

25-07-23 ప్రాతఃమురళి ఓంశాంతి "బాప్‌దాదా" మధువనం

## "మధురమైన పిల్లలూ - కేవలం రెండు పదాలను గుర్తు పెట్టుకోండి - మేము సద్గురువుని మనవలము, బ్రహ్మా తండ్రి ద్వారా తాతగారి వారసత్వాన్ని తీసుకుంటాము"

**ప్రశ్న:-** ఉన్నతిలోకి వెళ్తూ ఉంటే వైకుంఠ రసాన్ని ఆస్వాదిస్తారు... ఈ గాయనం పిల్లలైన మీకే వర్తిస్తుంది, వేరే వారికి కాదు - ఎందుకు?

**జవాబు:-** ఎందుకంటే మీ ఎదురుగా గొప్ప గమ్యం ఉంది. మీరు తండ్రి వద్దకు ఇల్లు అయిన పరంధామానికి వెళ్తారు, మళ్ళీ క్రొత్త ప్రపంచంలోకి వస్తారు. ఇతరులెవరి కోసము కూడా ఈ గాయనము ఉండజాలదు. అయితే, వారిలో కూడా కచ్చా-పక్కా నంబరువారుగా ఉంటారు కానీ వారి ఎదురుగా గమ్యం ఉండదు. వారికి వైకుంఠ రసము గురించి తెలియదు కూడా. పిల్లలైన మీరే అంటారు - ఏ మార్గములోనైతే పడడము మరియు సంభాళించుకోవడము ఉంటుందో ఇప్పుడు మేము ఆ మార్గంలో నడవాలి.

**పాట:- మనము ఆ మార్గంలో నడవాలి...**

**ధారణ కొరకు ముఖ్య సారము:-**

1. దేహ భానాన్ని మర్చిపోయేందుకు జీవిస్తూనే మరణించాలి. మీరు మరణిస్తే మీకు సంబంధించినంత వరకు ప్రపంచమంతా మరణించినట్లే. పదే-పదే ఈ దేహము నుండి అతీతంగా అయ్యే ప్రాక్టీస్ చేయాలి.
2. మనము తాతగారికి మనవలము. మనము యోగ్యులుగా అయి వారి నుండి పూర్తి-పూర్తి వారసత్వాన్ని తీసుకోవాలి. ఆత్మను యోగబలంతో పావనంగా తయారుచేసుకోవాలి. సంతోషంగా ఉండాలి.

**వరదానము:- అశాంతి లేక హంగామాల మధ్యన శాంతి కుండమును అనుభూతి చేయించే శాంతి స్వరూప భవ**

ఏ స్థానంలోనైనా హంగామా జరుగుతుంటే ఆ గొడవల సమయంలో శాంతి శక్తి యొక్క అద్భుతమును చూపించండి. ఇక్కడ ఇదైతే శాంతి కుండము అని అందరి బుద్ధిలోకి రావాలి, శాంతి కుండంగా అయి శాంతి శక్తిని వ్యాపింపజేయండి, శాంతి స్వరూపంగా అయి శాంతి కుండమును అనుభవం చేయించండి. ఆ సమయంలో వాచా సేవ చేయలేరు కానీ మనసా ద్వారా శాంతి కుండము యొక్క ప్రత్యక్షత చేయగలరు. కేవలం ఇక్కడ నుండి శాంతి లభిస్తుంది అని అందరికీ వైబ్రేషన్లు రావాలి. మరి అటువంటి వాయుమండలమును తయారుచేయండి.

**స్లోగన్:- స్వయం యొక్క మరియు సర్వుల యొక్క చింతలను తొలగించడమే శుభచింతకులుగా అవ్వడము.**

**"మధురమైన పిల్లలూ - తండ్రి నుండి జీవన్ముక్తి యొక్క వారసత్వాన్ని ప్రాప్తి చేసుకునేందుకు మాయ యొక్క సర్వ బంధనాల నుండి ముక్తులుగా అవ్వండి, ఇక్కడ జీవన్ముక్తులుగా ఉన్నవారే అక్కడ జీవన-ముక్తి పదవిని పొందుతారు"**

**ప్రశ్న:-** ఈ జ్ఞానపు బీజము అవినాశీ అయినది - ఎలా?

**జవాబు:-** ఈ జ్ఞానము ద్వారా సూర్యవంశీ మరియు చంద్రవంశీ రాజధాని స్థాపనవుతుంది, ఆ రాజధాని చాలా పెద్దది. ఏ ఆత్మలైతే ఒక్కసారైనా జ్ఞానాన్ని తీసుకుంటారో, వారు మధ్యలో వదిలి వెళ్ళిపోయినా కానీ, మళ్ళీ వారు చివర్లో వచ్చేస్తారు, ఎందుకంటే వారు కూడా రాజధానిలోకి రావాల్సిందే. ఎవరిలోనైతే కొద్దిగా జ్ఞానపు బీజం పడినా, వారు వచ్చేస్తారు, వెళ్ళలేరు. ఈ విషయమే జ్ఞానము అవినాశీ అని నిరూపిస్తుంది.

**పాట:- భోళానాథుని కన్నా అతీతమైనవారు...**

**ధారణ కొరకు ముఖ్య సారము:-**

1. సత్యమైన వారసులుగా అయ్యేందుకు తెలివైనవారిగా అవ్వాలి, చదువును మంచి రీతిలో ధారణ చేసి నాలెడ్జ్‌ఫుల్‌గా అవ్వాలి. తండ్రి సమానంగా మహిమాయోగ్యులుగా అవ్వాలి.
2. విజయమాలలో శిరోమణులుగా అయ్యేందుకు మాయ బంధనాలను తెంచుతూ వెళ్ళాలి. చాలా-చాలా ధైర్యవంతులుగా అయి పవిత్రంగా తప్పకుండా అవ్వాలి.

**వరదానము:- కోరికల రూపీ మృగతృష్ణ వెనుక పరుగులు తీసేందుకు బదులుగా సత్యమైన సంపాదనను జమ చేసుకునే ఇచ్ఛా మాత్రం అవిద్యా భవ**

చాలా మంది పిల్లలు ఏమని ఆలోచిస్తారంటే - ఒకవేళ మా పేరుతో లాటరీ వచ్చినట్లయితే మేము యజ్ఞంలో ఉపయోగిస్తాము అని. కానీ అటువంటి ధనము యజ్ఞములో ఉపయోగపడదు. చాలా సార్లు కోరిక అనేది స్వయానికి ఉంటుంది కానీ లాటరీ వస్తే సేవ చేస్తాము అని అంటారు! కానీ ఇప్పటి కోటీశ్వరులుగా అవ్వడము అనగా సదా కోసం కోట్లు పోగొట్టుకోవడము. కోరికల వెనుక పరుగు తీయడమంటే అది మృగతృష్ణ వంటిది, అందుకే సత్యమైన సంపాదనను జమ చేసుకోండి, హద్దు కోరికల నుండి ఇచ్ఛా మాత్రం అవిద్యగా (కోరిక అంటే ఏమిటో తెలియనివారిగా) అవ్వండి.

**స్లోగన్:- విఘ్నాలను విఘ్నాలకు బదులుగా ఆటగా భావిస్తూ నడుచుకున్నట్లయితే ఆటలో నవ్వుతూ, పాడుతూ పాస్ అయిపోతారు.**

27-07-23 ప్రాతఃమురళి ఓంశాంతి "బాప్‌దాదా" మధువనం

**"మధురమైన పిల్లలూ - ఎటువంటి వికర్మలు చేసి దాచి పెట్టకూడదు, అలా దాక్కుని సభలో కూర్చునేవారిపై చాలా దండన పడుతుంది కావున అప్రమత్తంగా ఉండండి, వికారాలు అనే కఠినమైన పోరపాట్లు ఎప్పుడూ జరుగకూడదు"**

**ప్రశ్న:-** ఏ లక్ష్యాన్ని ఎదురుగా పెట్టుకుంటూ పురుషార్థంలో సదా ముందుకు వెళ్తూ ఉండాలి?

**జవాబు:-** లక్ష్యము ఏమిటంటే - మనం సుపుత్రులైన పిల్లలుగా అయి మాతా-పితల సింహాసనాధికారులుగా అవ్వాలి. ప్రతి అడుగులోనూ ఫాలో ఫాదర్ చేయాలి. కుల కళంకితులుగా అయ్యేటటువంటి నడవడికను నడవకూడదు. ఇటువంటి సుపుత్రులైన పిల్లలు స్వయాన్ని యాత్రికులుగా భావిస్తూ సదా యాత్రలో తత్పరులై ఉంటారు. యాత్రికులు యాత్రలో ఎప్పుడూ పతితులుగా అవ్వరు, ఒకవేళ ఎవరైనా వికారాలకు వశమైనట్లయితే ముక్కలు-ముక్కలుగా అయిపోతారు, సర్వనాశనమైపోతారు. అప్పుడిక చాలా దుఃఖితులుగా అవుతారు.

**పాట:- బాల్యపు రోజులను మర్చిపోకూడదు...**

**ధారణ కొరకు ముఖ్య సారము:-**

1. ఇప్పుడు మనం యాత్రలో ఉన్నాము, కావున చాలా సంభాళించుకుంటూ నడుచుకోవాలి. తప్పకుండా పవిత్రంగా ఉండాలి.
2. తండ్రి సమానంగా నిరహంకారిగా అవ్వాలి. మనం బాబా వద్దకు వెళ్ళాలి కావున అందరి పట్ల మమకారాన్ని తొలగించాలి. మీతో మీరు మాట్లాడుకుంటూ ప్రఫుల్లితముగా ఉండాలి.

**వరదానము:- "చేయించేవారు చేయిస్తున్నారు", ఈ స్మృతి ద్వారా నిమిత్తులుగా అయ్యి ప్రతి కర్మ చేసే నిశ్చింతా చక్రవర్తి భవ**

నడిపించేవారు నడిపిస్తున్నారు, చేయించేవారు చేయిస్తున్నారు - ఈ స్మృతి ద్వారా నిమిత్తులుగా అయ్యి ప్రతి కర్మ చేస్తూ వెళ్తున్నట్లయితే నిశ్చింతా చక్రవర్తులుగా ఉంటారు. "నేను చేస్తున్నాను" - ఈ భానం వచ్చిందంటే నిశ్చింతగా ఉండలేరు. కానీ తండ్రి ద్వారా నిమిత్తంగా చేయబడ్డాను - ఈ స్మృతి నిశ్చింతతను మరియు నిశ్చింత జీవితాన్ని అనుభవం చేయిస్తుంది. రేపు ఏమవుతుంది, ఆ చింత కూడా ఉండదు. వారికి - ఏదైతే జరుగుతుందో అది మంచిది మరియు ఏదైతే జరగనున్నదో అది ఇంకా మంచిది, ఎందుకంటే చేయించేవారు అతి మంచి వారు అన్న నిశ్చయము ఉంటుంది.

**స్లోగన్:- మీ శాంతి మరియు సుఖం యొక్క వైబ్రేషన్ల ద్వారా ప్రతి ఒక్కరికీ సుఖము-ప్రశాంతతల అనుభూతిని చేయించండి అప్పుడు సత్యమైన సేవాధారులు అని పిలవబడతారు.**

## "మధురమైన పిల్లలూ - పావనముగా అయ్యేందుకు మీ స్వధర్మములో ఉండండి మరియు అశరీరులుగా అయ్యి ఒక్క తండ్రిని స్మృతి చేయండి"

**ప్రశ్న:-** ఏ విధి ద్వారా కొత్త విద్యార్థులపై జ్ఞానపు రంగు అంటుకోగలదు?

**జవాబు:-** వారిని మొట్టమొదట ఏడు రోజుల భట్టీలో కూర్చోబెట్టండి. నియమం ఏమిటంటే - ఎవరైనా వచ్చినప్పుడు వారి ద్వారా ఫార్మ్ నింపించండి. మొదట ఏడు రోజులు భట్టీలో కూర్చోవాలి, అప్పుడు పూర్తి రంగు అంటుకుంటుంది. భ్రమరములైన మీరు జ్ఞానాన్ని భూ-భూ చేసి తమ సమానంగా తయారుచేస్తారు. మీకు తెలుసు - ఇప్పుడు దేవతా ధర్మం యొక్క అంటు కట్టడం జరుగుతుంది. ఎవరైతే ఈ వంశానికి చెందిన ఆత్మలు ఉంటారో, వారు మహా-రోగుల నుండి నిరోగులుగా అయ్యే పురుషార్థంలో నిమగ్నమవుతారు.

**పాట:- సభలో జ్యోతి వెలిగింది...**

**ధారణ కొరకు ముఖ్య సారము:-**

1. వికర్మాజీతులుగా అయ్యేందుకు మొత్తం పాత ప్రపంచం పట్ల అనంతమైన వైరాగ్యం కలిగి, దానిని మరచి ఒక్క తండ్రి స్మృతిలో ఉండాలి.
2. భ్రమరము వలె జ్ఞానపు రంగును అంటించే సేవను చేయాలి. యుక్తిగా మహారోగులను నిరోగులుగా, నాస్తికులను ఆస్తికులుగా తయారుచేయాలి.

**వరదానము:- సదా సాక్షి స్థితిలో స్థితులై నిర్లేపి అవస్థను అనుభవం చేసుకునే సహజయోగీ భవ**

ఎవరైతే దేహ సంబంధాలలో మరియు దేహంతో సాక్షిగా అనగా అతీతులుగా ఉంటారో, వారు ఈ పాత ప్రపంచం నుండి కూడా సాక్షిగా అయిపోతారు. వారు సంపర్కంలోకి వస్తున్నప్పటికీ, చూస్తున్నప్పటికీ సదా అతీతంగా మరియు ప్రియంగా ఉంటారు. ఇటువంటి స్థితియే సహజయోగీ అన్న అనుభవం చేయిస్తుంది. దీనినే కలిసి ఉంటూ కూడా నిర్లేపిగా ఉండడము అని అంటారు. ఆత్మ నిర్లేపి కాదు కానీ ఆత్మాభిమానీ స్థితి నిర్లేపి అనగా మాయ ప్రభావము లేక ఆకర్షణ నుండి అతీతంగా ఉంటుంది. ఆ అవస్థలో ఉండేవారు మాయ యుద్ధం నుండి రక్షింపబడతారు.

**స్లోగన్:- శుభ భావన మరియు శుభ కామన ద్వారా సూక్ష్మ సేవ చేసేవారే మహాన్ ఆత్మలు.**

**"మధురమైన పిల్లలూ - అడుగు-అడుగులోనూ శివబాబా శ్రీమతాన్ని తీసుకోవాలి, తమ సమాచారమంతా బ్రహ్మా ద్వారా తండ్రికి ఇవ్వాలి"**

**ప్రశ్న:-** ఒకే తండ్రి పిల్లలు అయినప్పటికీ కొందరు ప్రీతి బుద్ధి కలవారిగా, కొందరు విపరీత బుద్ధి కలవారిగా ఉన్నారు - ఎలా?

**జవాబు:-** ఏ పిల్లలైతే తమ పూర్తి సంబంధాన్ని బాప్‌దాదాతో పెట్టుకుంటారో, ఏ విషయంలోనూ సంశయబుద్ధి కలవారిగా అవ్వరో, సత్యాతి-సత్యమైన లెక్కాపత్రాన్ని బ్రహ్మా ద్వారా శివబాబాకు వినిపిస్తారో, వారు ప్రీతి బుద్ధి కల పిల్లలు. ఒకవేళ ఏదైనా విషయం కారణంగా బ్రహ్మా నుండి లేక బ్రాహ్మణి నుండి అలిగి, ఉత్తరం రాయరో మరియు మాకు బ్రహ్మాతో ఎటువంటి సంబంధము లేదు, శివబాబానే స్మృతి చేయాలి అని ఎవరైతే అనుకుంటారో, వారి బుద్ధిని మాయ పట్టుకుంటుంది. వారు విపరీత బుద్ధి కలవారిగా అవుతారు.

**పాట:- నాకు ఆధారాన్ని ఇచ్చేవారు...**

**ధారణ కొరకు ముఖ్య సారము:-**

1. సదా సంతోషంగా, సంతుష్టంగా ఉండేందుకు అడుగు-అడుగులోనూ తండ్రి నుండి సలహాను తీసుకోవాలి. శివబాబాను బ్రహ్మా ద్వారా స్మృతి చేయాలి. తమ సమాచారాన్ని ఇస్తూ ఉండాలి.
2. ఎప్పుడూ ఏ విషయంలోనూ సంశయంలోకి రాకూడదు. బ్రాహ్మణి నుండి లేక బ్రహ్మా తండ్రి నుండి అలిగి చదువును విడిచిపెట్టకూడదు. సదా ప్రీతి బుద్ధి కలవారిగా ఉండాలి.

**వరదానము:- సుఖ స్వరూపులుగా అయ్యి మొత్తం విశ్వంలో సుఖపు కిరణాలను వ్యాపింపజేసే మాస్టర్ జ్ఞాన సూర్య భవ**

ఏ విధంగానైతే తండ్రి జ్ఞాన సాగరుడు, సుఖ సాగరుడు అదే విధంగా స్వయం కూడా జ్ఞాన స్వరూపులుగా, సుఖ స్వరూపులుగా అవ్వండి, ప్రతి గుణాన్నీ కేవలం వర్ణించడం కాదు కానీ అనుభవమవ్వాలి. ఎప్పుడైతే సుఖ స్వరూపపు అనుభవజ్ఞులుగా అవుతారో అప్పుడు సుఖ స్వరూప ఆత్మలైన మీ ద్వారా సుఖపు కిరణాలు విశ్వంలో వ్యాపిస్తాయి. ఎలాగైతే సూర్యుడి కిరణాలు పూర్తి విశ్వంలోకి వెళ్తాయో, అలాగే ఎప్పుడైతే మీ జ్ఞానము, సుఖము, ఆనందము యొక్క కిరణాలు సర్వాత్మల వరకు చేరుకుంటాయో, అప్పుడు మాస్టర్ జ్ఞాన సూర్యులు అని అంటారు.

**స్లోగన్:- ఎవరైతే తమ మాటలు, సంకల్పాలు మరియు కర్మల ద్వారా దివ్యత్వాన్ని అనుభవం చేయిస్తారో వారే దివ్య జన్మధారీ బ్రాహ్మణులు.**

30-07-23 ప్రాతఃముర‌ళి ఓంశాంతి "అవ్యక్త బాప్‌దాదా" రివైజ్-25-03-95 మధువనం

## "బ్రాహ్మణ జీవితము యొక్క అన్నింటికన్నా శ్రేష్ఠమైన ఖజానా - సంకల్పాల ఖజానా"

- ఈరోజు బాప్‌దాదా నలువైపులా ఉన్న పిల్లల ఖజానాల ఖాతాలను చూస్తూన్నారు. పిల్లలు ప్రతి ఒక్కరికీ ఎన్నో ఖజానాలు లభించాయి మరియు అవినాశిగా లెక్కలేనన్ని ఖజానాలు లభించాయి. కావున అన్నింటికన్నా శ్రేష్ఠమైన ఖజానా సంకల్పాల ఖజానా మరియు మీ అందరి శ్రేష్ఠ సంకల్పాలే బ్రాహ్మణ జీవితానికి ఆధారము. సంకల్పాల ఖజానా చాలా శక్తిశాలిగా ఉంటుంది.
- జ్ఞానానికి ఆధారము కూడా సంకల్పాలే. నేను ఆత్మను, శరీరాన్ని కాదు – ఈ సంకల్పాలు చేస్తారు. మనన శక్తికి ఆధారము కూడా సంకల్ప శక్తి. ధారణ చేస్తారు, ఈరోజు నేను సహన శక్తిని ధారణ చేయాలి అని మనసుకు–బుద్ధికి సంకల్పాన్ని ఇస్తారు, కావున ధారణకు ఆధారము కూడా సంకల్పాలే. సేవ చేస్తారు, ప్లాన్లు తయారుచేస్తారు అప్పుడు కూడా శుద్ధ సంకల్పాలే నడుస్తాయి కదా! శుద్ధ సంకల్పాల ద్వారానే ప్లాన్లు తయారవుతాయి.
- ఎవరికైతే వ్యర్థం నడుస్తుందో, వారి బుద్ధి బలహీనంగా ఉంటుంది, కన్‌ఫ్యూజ్డ్ (తికమక) గా ఉంటారు. నిర్ణయాలు సరిగ్గా ఉండవు. సదా తికమకపడుతూ ఉంటారు. వ్యాకులత చెందడము లేక సంతోషం మాయమవ్వడము లేక మనసు ఉదాసీనంగా ఉండడము, తమ జీవితంతో ఆనందం కలగకపోవడము – ఇవి వ్యర్థ సంకల్పాల గుర్తులు.
- ఒకవేళ సంకల్పాలు వ్యర్థమైనట్లయితే ఇతర ఖజానాలూ స్వతహాగానే వ్యర్థమైపోతాయి. కావున సంకల్పాలను చెక్ చేసుకోండి. తేలికగా వదలకండి. ఒకటేమో – పొదుపు చేయండి, వేస్ట్‌కి బదులుగా బెస్ట్ ఖాతాలో జమ చేయండి మరియు రెండవది – ఒకవేళ పొదుపు చేయలేకపోతే వ్యర్థాన్ని సమర్థ సంకల్పాలలోకి పరివర్తన చేయండి.

## వరదానము:- సంతోషపు ఖజానా ద్వారా అనేక ఆత్మలను సుసంపన్నులుగా చేసే సదా భాగ్యశాలి భవ

ఎవరైతే సదా సంతోషంగా ఉంటారో మరియు సంతోషపు ఖజానా ద్వారా అనేక ఆత్మలను సుసంపన్నులుగా చేస్తారో, వారినే భాగ్యశాలులు అని అంటారు. ఈరోజుల్లో ప్రతి ఒక్కరికీ విశేషంగా సంతోషపు ఖజానా యొక్క అవసరము ఉంది, మిగిలినవన్నీ ఉన్నాయి కానీ సంతోషం లేదు. మీ అందరికీ అయితే సంతోషాల గని లభించింది. సంతోషాల వెరైటీ ఖజానా మీ వద్ద ఉంది, కేవలము ఈ ఖజానాకు యజమానులుగా అయ్యి, ఏదైతే లభించిందో, దానిని స్వయం ప్రతి మరియు సర్వుల ప్రతి ఉపయోగించినట్లయితే సుసంపన్నులుగా అనుభవం చేసుకుంటారు.

## స్లోగన్:- ఇతర ఆత్మల వ్యర్థ భావాన్ని శ్రేష్ఠ భావములోకి పరివర్తన చెయ్యడమే సత్యమైన సేవ.